विधायी II अनुभाग
राजभाषा खण्ड
डा. स. ..........
तारीख..........

रजिस्ट्री सं. डी - २२१
Registered No. D-221
రిజిస్ట్రీ సంఖ్య డి - 221

[Price : Rs. 43-00 Paise
మూల్యము : రూ. 43-00 పైసలు

# भारत का राजपत्र
# The Gazette of India
# భారత రాజపత్రము

असाधारण
**EXTRAORDINARY**
అసాధారణ

भाग XVI अनुभाग 1
**Part XVI Section 1**
భాగము XVI అనుభాగము 1

पाधिकार से पकाशित
**PUBLISHED BY AUTHORITY**
ప్రాధికారము ద్వారా ప్రచురింపబడినది

| | | | | |
|---|---|---|---|---|
| सं. २ | नई दिल्ली | बुदवार | १३ आक्टोबर, २००४ / ३० बाद्रपद | संण्ड, १३ |
| No. 2 | New Delhi | Wednesday | 13th October, 2004/30 Bhadrapadh | Vol. 13 |
| సంఖ్య 2 | న్యూఢిల్లీ | బుధవారము | 13 అక్టోబర్ 2004 / 30 భాద్రపద | సంపుటము 13 |

## MINISTRY OF LAW AND JUSTICE
## LEGISLATIVE DEPARTMENT

**New Delhi, 29th June 2004/12 Ashada, 1926 Saka**

**New Delhi, 16th August, 2004/30 Adika Sravan 1926 Saka**

The Translations in Telugu of the following Acts namely :-

(1) The Central Reserve Police Force Act, 1949 (Act 66 of 1949); (2) The Civil Defence Act,1968 (Act 27 of 1968); (3) The Excise (Malt Liquors) Act, 1890 (Act 13 of 1890); (4) The Indian Independence Pakistan Courts (Pending Proceedings) Act, 1952 (Act 9 of 1952); (5) The National Commission for Minorities Act, 1992 (Act 19 of 1992); (6) The National Trust for Welfare of Persons with Autism, Cerebral Palsy, Mental Retardation and Multiple Disabilities Act, 1999 (Act 44 of 1999); (7) The Small Coins (Offences) Act, 1971 (Act 52 of 1971); (8) The Taxation Laws (Continuation and Validation of Recovery Proceedings) Act, 1964 (Act 11 of 1964) and (9) The Passport (Entry into India) Act, 1920.(Act 34 of 1920) are hereby published under the authority of the President and shall be deemed to be the Authoritative Texts thereof in Telugu under Clause (a) of Section 2 of the Authoritative Texts (Central Laws) Act, 1973 (Act 50 of 1973).

# శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వశాఖ

## (శాసన నిర్మాణ విభాగము)

ఈ క్రింది చట్టములు, అనగా :-

(1) కేంద్ర రిజర్వు పోలీసు బల చట్టము, 1949 (1949 లోని 66వ చట్టము); (2) పౌర రక్షణ చట్టము, 1968 (1968 లోని 27వ చట్టము); (3) ఎక్సైజు (మాల్ట్ మద్యముల) చట్టము, 1890 (1890 లోని 13 వ చట్టము); (4) భారత స్వాతంత్ర్య - పాకిస్తాను న్యాయస్థానముల (పెండింగు ప్రోసీడింగుల) చట్టము, 1952 (1952 లోని 9వ చట్టము); (5) జాతీయ అల్ప సంఖ్యాక వర్గముల కమీషను చట్టము, 1992 (1992 లోని 19వ చట్టము); (6) ఆటిజమ్, సెరిబ్రల్ పాల్సి, బుద్ధి మాంద్యత మరియు బహు వికలాంగత కలిగిన వ్యక్తుల సంక్షేమ జాతీయ ట్రస్టు చట్టము, 1999 (1999 లోని 44వ చట్టము); (7) చిన్న నాణెముల (అపరాధముల) చట్టము, 1971 (1971 లోని 52వ చట్టము); (8) పన్ను విధింపు శాసనముల (వసూలు ప్రోసీడింగుల కొనసాగింపు మరియు శాసనమాన్యత) చట్టము, 1964 (1964 లోని 11వ చట్టము) మరియు (9) పాస్‌పోర్టు (భారతదేశములో ప్రవేశము) చట్టము, 1920 (1920 లోని 34వ చట్టము)ల యొక్క తెలుగు అనువాదములను రాష్ట్రపతి ప్రాధికారము క్రింద ఇందు మూలముగా ప్రచురించడమైనది. ఆ చట్టములకు గల ఈ అనువాదములను ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము, 1973 (1973 లోని 50వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఏ) క్రింద, ప్రాధికృత తెలుగు పాఠములైనట్లు భావించవలెను.

# కేంద్ర రిజర్వు పోలీసు బల చట్టము, 1949
## (1949 లోని 66వ చట్టము)

(28 డిసెంబరు, 1949)

కేంద్ర సాయుధ రిజర్వు పోలీసు బలము యొక్క ఏర్పాటు మరియు క్రమబద్ధీకరణ కొరకు నిబంధించుటకైన చట్టము.

కేంద్ర సాయుధ రిజర్వు పోలీసు బలము యొక్క ఏర్పాటు మరియు క్రమబద్ధీకరణ కొరకు నిబంధన చేయుట అవశ్యకమైనందున;

ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

### ప్రారంభిక

1. (1) ఈ చట్టమును కేంద్ర రిజర్వు పోలీసు బల చట్టము, 1949 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము మరియు విస్తరణ.

(2) ఇది భారతదేశమంతటికి విస్తరించును, మరియు బలము యొక్క సభ్యులకు, వారెక్కడ ఉన్నను, వర్తించును.

2. ఈ చట్టములో, విషయగతమైన లేక సందర్భగతమైన వైరుధ్యమేదేని ఉన్ననే తప్ప,- నిర్వచనములు.

(ఎ) "క్రియాశీల కర్తవ్యము" అనగా ఏదేని స్థానిక ప్రాంతములో, అలజడి ఏర్పడిన సందర్భంగా అక్కడ భద్రతను తిరిగి నెలకొల్పి పరిరక్షించు కర్తవ్యము అని అర్థము;

(బి) "సంవృత అరెస్టు" అనగా బలము క్రింద లేక బలము యొక్క దళము లేక పోస్టు క్వార్టరు గార్డు భవనము లేక గుడారమునందు ఒక గార్డు అధీనము నందు పరిరోధమునందుంచుట అని అర్థము;

(సి) "బలము" అనగా కేంద్ర రిజర్వు పోలీసు బలము అని అర్థము;

(డి) "బలము యొక్క సభ్యుడు" అనగా ఈ చట్టము ప్రారంభమగుటకు ముందుగాని తర్వాత గాని కమాండెంటు ద్వారా బలములో నియమింపబడిన వ్యక్తి అని అర్థము; మరియు పరిచ్ఛేదములు 1,3,6,7,16,17,18 మరియు 19లలో, అట్టి ప్రారంభమునకు ముందు గాని లేక తర్వాత గాని కేంద్ర ప్రభుత్వము ద్వారా బలములో నియమింపబడిన వ్యక్తి కూడ చేరియుండును;

(ఇ) "వివృత అరెస్టు" అనగా తత్సమయమునందు బలము యొక్క ఏదేని భాగము ఆక్రమణలోనున్న బారకాసులు, లైన్లు లేక క్యాంపు ఆవరణ లోపల పరిరోధమునందుంచుట అని అర్థము;

(ఎఫ్) "విహితపరచిన" అనగా ఈ చట్టము క్రింద చేసిన నియమముల ద్వారా విహితపరచిన అని అర్థము;

(జి) "అధీనస్థ అధికారి" అనగా సుబేదార్-మేజర్, సుబేదార్, జమేదార్ లేక సబ్-ఇన్స్పెక్టరు హోదాగల బలము యొక్క సభ్యుడు అని అర్థము;

1860లో 45. (హెచ్) "దౌర్జన్యము"; "అపరాధిక బల ప్రయోగము"; "కపటముతో"; "విశ్వసించుటకు కారణము" మరియు "స్వచ్ఛందముగా ఘాతను కలిగించు" అను పదబంధములు వరుసగా భారత శిక్షా స్మృతిలో వాటికి గల అర్థములనే కలిగి యుండును.

## బలము యొక్క ఏర్పాటు

బలము యొక్క ఏర్పాటు.

3. (1) కేంద్ర ప్రభుత్వముచే నిర్వహించబడు ఒక సాయుధ బలము కొనసాగబడవలెను మరియు దీనిని కేంద్ర రిజర్వు పోలీసు బలము అని పేర్కొనవచ్చును.

(2) విహితపరచినట్టి రీతిగా బలమును ఏర్పాటు చేయవలెను మరియు బలము యొక్క సభ్యులు విహితపరచినట్టి వేతనము, ఫించను మరియు ఇతర ప్రతిఫలముల్యములను పొందవలెను.

ఉన్నత అధికారుల నియామకము మరియు అధికారములు.

4. (1) కేంద్ర ప్రభుత్వము బలము కొరకు ఒక కమాండెంటును, మరియు తాము సబబని భావించునట్టి ఇతర వ్యక్తులను సహాయ కమాండెంట్లుగాను మరియు కంపెనీ అధికార్లుగాను నియమించవచ్చును.

(2) అట్లు నియమించబడిన కమాండెంటు మరియు ప్రతి ఇతర అధికారి, ఈ చట్టము ద్వారా లేక ఈ చట్టము క్రింద నిబంధించినట్టి అధికారములను మరియు ప్రాధికారమును కలిగియుండి వాటిని వినియోగించవచ్చును.

నమోదు.

5. బలము యొక్క సభ్యుడుగా ఒక వ్యక్తిని నియమించుటకు ముందు, అనుసూచిలో పొందుపరచిన భర్తీ జాబితాలో ఉన్న వివరణను చదివి వినిపించవలెను మరియు అవసరమైనచో 4వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1) క్రింద నియమించబడిన అధికారి సమక్షములో అతనికి వివరించవలెను, మరియు అట్లు చదివి వినిపించినట్లుగా అట్టి వ్యక్తి దానిపై సంతకము చేయవలెను:

అయితే, బలములో ఆరు మాసముల కాలావధిపాటు పనిచేసిన మీదట బలములో నియమింపబడిన ఎవరేని వ్యక్తి, ఈ పరిచ్ఛేదపు నిబంధనలు అతని విషయములో పాటించబడనప్పటికినీ, బలము యొక్క సభ్యుడుగా భావింపబడును.

బలము నుండి రాజీనామా మరియు ఉపసంహారణ.

6. బలము యొక్క ఏ సభ్యునకు గాని,-

(ఎ) అతని సర్వీసులోని మొదటి మూడు మాసములు ముగియుటకు ముందు తప్ప, అతని ఒప్పందపు కాలావధి సమయములో, అతని నియామకమునకు రాజీనామా చేయుటకు గాని; లేక

(బి) కమాండెంటు లేక సహాయ కమాండెంటు యొక్క లేక అట్టి అనుమతిని మంజూరు చేయుటకు కమాండెంటుచే ప్రాధికారము పొందిన ఎవరేని ఇతర అధికారి యొక్క వ్రాతమూలకమైన పూర్వానుమతి లేకుండా, అతని నియామకము యొక్క అన్ని లేక ఏవేని కర్తవ్యముల నుండి అతడు ఉపసంహరించుకొనుటకు గాని,

అతనికి స్వేచ్ఛ ఉండదు.

## బలము యొక్క సభ్యుల సాధారణ కర్తవ్యములు

7. (1) అపరాధమును కనిపెట్టి న్యాయస్థానమునకు తీసుకొనివచ్చుటకు మరియు ఎవరిని పట్టుకొనుటకు అతడు శాసనబద్ధముగా ప్రాధికారము పొందినాడో మరియు ఎవరిని పట్టుకొనుటకు తగిన కారణమున్నదో అట్టి అందరి వ్యక్తులను పట్టుకొనుట, ఎవరేని సమర్థ ప్రాధికారి ద్వారా అతనికి శాసనసమ్మతముగా జారీచేయబడిన అన్ని ఉత్తరువులను మరియు వారంట్లను సత్వరముగా పాటించి అమలుపరచుట, బలము యొక్క ప్రతి సభ్యుని కర్తవ్యమైయుండును. బలము యొక్క సభ్యుల సాధారణ కర్తవ్యములు.

(2) బలము యొక్క ప్రతి సభ్యుడు భారతదేశపు సరిహద్దుల వెలుపల మరియు లోపల కూడా సేవ చేయుటకు బద్ధుడైయుండును.

## బలము యొక్క అధీక్షణ, నియంత్రణ మరియు పరిపాలన

8. (1) బలము యొక్క అధీక్షణ మరియు దానిపై నియంత్రణ కేంద్ర ప్రభుత్వమునందు నిహితమైయుండును; మరియు బలము యొక్క పరిపాలన కేంద్ర ప్రభుత్వముచే, ఈ చట్టము యొక్క మరియు దాని క్రింద చేసిన ఏవేని నియమముల యొక్క నిబంధనల ననుసరించి, ఈ విషయములో కేంద్ర ప్రభుత్వము ఆయా సమయములందు నియమించునట్టి అధికారుల ద్వారా, జరుగవలెను. బలము యొక్క అధీక్షణ, నియంత్రణ మరియు పరిపాలన.

(2) బలము యొక్క ప్రధాన కార్యాలయము నీమచ్ వద్ద లేక కేంద్ర ప్రభుత్వము ఆయా సమయములందు నిర్దిష్టపరచునట్టి ఇతర స్థలము వద్ద ఉండవలెను.

(3) బలము, ప్రధాన కార్యాలయము వెలుపల క్రియాశీల కర్తవ్యము నందున్నప్పుడు, ఈ విషయములో కేంద్ర ప్రభుత్వము విహితపరచినట్టి లేక ప్రత్యేకముగా నియమించిన ప్రాధికారి లేక అధికారి యొక్క సాధారణ నియంత్రణ మరియు ఆదేశమునకు లోబడియుండును.

## అపరాధములు మరియు శిక్షలు

9. బలములో సభ్యుడైయుండి,–

మిక్కిలి అమానుషమైన అపరాధములు

(ఎ) ఏదేని తిరుగుబాటును ప్రారంభించు, పురిగొలుపు, జరుపు లేక కుట్ర జరుపుటకు లేక ఏదేని కుట్రలో చేరు, లేక ఏదేని తిరుగుబాటులో హాజరైయుండి దాని అణచివేతకు తగిన ప్రయత్నము చేయకుండు, లేక ఏదేని తిరుగుబాటు జరుగుచున్నదని లేక తిరుగుబాటుకు ఏదేని ఉద్దేశము లేక కుట్ర లేక ఏదేని దేశద్రోహము గురించి తెలిసియుండి లేక నమ్ముటకు అవకాశము కలిగి, దానిని జాప్యము చేయకుండా తన పై అధికారికి సమాచారము నీయని; లేక

(బి) తన పై అధికారిపై డ్యూటీలో ఉన్నను, లేకున్నను, అట్టి అధికారిగా తెలిసియుండి లేక తెలియుట్టకు అవకాశముండి అపరాధిక బలప్రయోగము నుపయోగించు లేక ఉపయోగించుటకు ప్రయత్నించు లేక దౌర్జన్యము జరుపు; లేక

(సి) తన అధీనములోనున్నట్టి లేక దానిని కాపాడుట తన కర్తవ్యమై యున్నట్టి ఏదేని పోస్టు లేక గార్డును అవమానకరముగా పరిత్యజించు లేక వదలి వేయు; లేక

(డి) రాజ్యమునకు వ్యతిరేకముగా ఆయుధములను ధరించిన ఎవరేని వ్యక్తితో ప్రత్యక్షముగా గాని పరోక్షముగా గాని ఉత్తరప్రత్యుత్తరములను జరుపు లేక అతనికి సహాయపడు లేక విముక్తుని చేయు లేక తనకు తెలియవచ్చిన ఏదేని అట్టి సమాచారమును తన పై అధికారికి వెంటనే తెలియజేయని;

వారెవరైనను; లేక

క్రియాశీల కర్తవ్యమునందు ఉండి,-

(ఇ) తన పై అధికారి యొక్క శాసనబద్ధ ఆదేశమును పాటించని; లేక

(ఎఫ్) బలమును వదలివెళ్ళు; లేక

(జి) కాపలాదారైయుండి, అతని కార్యస్థానము పోస్టునందు నిదురించు లేక సక్రమముగా బాధ్యతను అప్పగించకుండా లేక శెలవు పెట్టకుండా దానిని వదలి వెళ్ళు; లేక

(హెచ్) దోపిడి ధనమును వెదకుటకు వెళ్ళుటలో అతని కమాండింగు అధికారిని లేక అతని కార్యస్థానమును లేక బృందమును వదలివెళ్ళు; లేక

(ఐ) సక్రమముగా బాధ్యతలను అప్పగించకుండా లేక శెలవు లేకుండా అతని గార్డును, పికెటును, బృందమును లేక గస్తీదళమును వదలివేయు; లేక

(జె) క్యాంపుకు లేక క్వార్టర్లకు సరుకులను లేక ఇతర అవసర వస్తువులను తీసికొనివచ్చుచున్న ఎవరేని వ్యక్తిపై ఆపరాధిక బలప్రయోగమును చేయు లేక దౌర్జన్యము జరుపు లేక రక్షణను అతిక్రమించు, లేక దోపిడీ కొరకు ఏదేని ఇంటిలో లేక ఇతర స్థలములో ప్రవేశించు, లేక ఏ విధమైన ఆస్తిని గాని దోపిడీచేయు, ధ్వంసము చేయు లేక నష్టము కలిగించు; లేక

(కె) సంఘర్షణ సమయములో లేక క్యాంపు, గేరిసన్, లేక క్వార్టర్లలో ఉద్దేశపూర్వకముగా తప్పుడు అలారమును ఇచ్చు లేక వ్యాప్తిజేయు; లేక

(ఎల్) తన కర్తవ్య నిర్వహణలో పిరికితనమును ప్రదర్శించు;

వారెవరైనను ఏడు సంవత్సరముల కాలావధికి తక్కువ కాకుండా ద్వీపాంతర వాసముతోను లేక పదునాలుగు సంవత్సరముల దాక ఉండగల కాలావధికి కారాగారవాసముతోను లేకమూడు మాసముల వేతనము దాక ఉండగల జుర్మానాతోను, లేక అట్టి ద్వీపాంతరవాసము లేక కారాగారవాసమునకు అదనముగా ఆ మేరకు జుర్మానాతోను శిక్షింపబడుదురు.

తక్కువ అమానుషమైన అపరాధములు.

10. బలములో సభ్యుడైయుండి,-

(ఎ) ఏదేని డ్యూటీలో, పెరేడులో లేక మార్చి జరుగుచున్నప్పుడు మత్తులో నున్న, లేక హెచ్చరించిన తరువాత కూడా మత్తులోనున్న, లేక

(బి) ఎవరేని కాపలాదారును కొట్టు లేక అతనిపై బలప్రయోగము చేయుటకు ప్రయత్నించు; లేక

(సి) గార్డు, పికెటు లేక పెట్రోలు కమాండు చేయుచుండి, తన అధీనమునకు పంపబడిన ఎవరేని ఖైదీని లేక వ్యక్తిని తీసుకొనుటకు తిరస్కరించు లేక తన అధీనములో ఉంచిన ఎవరేని వ్యక్తిని లేక ఖైదీని సరియైన ప్రాధికారము లేకుండా విడిచిపెట్టు, లేక నిర్లక్ష్యములో ఎవరేని అట్టి ఖైదీ లేక వ్యక్తిని పారిపోనిచ్చు; లేక

(డి) అరెస్టు లేక పరిరోధమునందుండి, శాసనబద్ధమైన ప్రాధికారము ద్వారా విడుదల కాకుండా అరెస్టు లేక పరిరోధమునందుండి వెడలిపోవు; లేక

(ఇ) అతని కర్తవ్య నిర్వహణలో తన పై అధికారులపట్ల పూర్తిగా అవిధేయతతో లేక దురుసుగా ప్రవర్తించు; లేక

(ఎఫ్) క్వార్టర్లలో గాని తోటలలో గాని పనిచేయుటకు ఉత్తరువు చేయబడిన ఏదేని తోటపని గాని ఇతరమైన ఏ రకపు పనిని గాని పర్యవేక్షించుటకు లేక సహాయము చేయుటకు తిరస్కరించు; లేక

(జి) హోదాలో గాని స్థాయిలో గాని తనకు అధీనస్థుడైన బలములోని ఎవరేని సభ్యుని కొట్టు లేక చెడుగా వాడుకొను; లేక

(హెచ్) తన ఆయుధములను, బట్టలను, పనిముట్లను, పరికరములను, మందుగుండు సామగ్రిని లేక సాధన సామగ్రిని లేక తనకు అప్పగించిన లేక ఎవరేని ఇతర వ్యక్తికి చెందిన ఏదేని అట్టి వస్తువులకు పన్నుగడతో లేక నిర్లక్ష్యముతో హానికలిగించు లేక పోగొట్టు లేక కపటపూర్వకముగా విక్రయించు; లేక

(ఐ) తనకు రోగము లేక అంగవైకల్యమున్నట్లు నటించు లేక కల్పించు లేక పుట్టించు లేక బుద్ధిపూర్వకముగా తన రోగజాప్యము చేయు లేక తన రోగమును లేక అంగవైకల్యమును తీవ్రతరము చేయు; లేక

(జె) తనకు తానుగా గాని ఎవరేని ఇతర వ్యక్తిని గాని సర్వీసుకు అయోగ్యుని చేయు ఉద్దేశముతో తనకు గాని ఎవరేని ఇతర వ్యక్తికి గాని స్వచ్ఛందముగా గాయమును కలిగించు; లేక

(కె) బలము యొక్క సభ్యుడుగా అతనికి జారీచేసిన లేక సరఫరా చేసిన లేక అతని అభిరక్షలోనున్న లేక స్వాధీనమందున్న అన్ని లేక ఏవేని ఆయుధములను, మందుగుండు సామగ్రిని, నోటర్సును, సాధన సామగ్రిని లేక ఇతర ఆస్తిని, వెంటనే సమర్పించమని లేక సరియైన లెక్క చెప్పమని; తన పై అధికారులు అడిగినప్పుడు అట్లు చేయని లేక అట్టి బలము యొక్క సభ్యుడుగా ఉండుట రద్దయిన; లేక

(ఎల్) తన కమాండు క్రింద లేక అధీనము క్రింద ఉన్న ఎవరేని వ్యక్తుల సంఖ్య లేక రాజ్యము యొక్క లేక తన అధీనములో గల ఏదేని డబ్బు, ఆయుధములు, మందుగుండు సామగ్రి, బట్టలు, పరికరములు, స్టోర్సు లేక ఇతర ఆస్తి యొక్క అవి అట్టి వ్యక్తులకు గాని లేక ప్రభుత్వమునకు గాని లేక బలము యొక్క ఎవరేని సభ్యునకు లేక బలమునకు చెందిన ఎవరేని వ్యక్తికి గాని చెందినవైనప్పటికిన్నీ, తప్పుడు రిటర్నును లేక రిపోర్టును తెలిసియుండి సమర్పించు; లేదా పన్నుగడ ద్వారా గాని, అపరాధిక నిర్లక్ష్యము వలన గాని పై విషయముల గురించి ఏదేని రిటర్ను లేక రిపోర్టును ఇవ్వని లేక పంపని లేక ఇచ్చుటకు లేక పంపుటకు నిరాకరించు; లేదా

(ఎమ్) సెలవు పెట్టకుండా తాను గైరుహాజరు అగునట్టి లేక తగిన కారణము లేకుండా తనకు మంజూరైన సెలవుకు మించి ఉండునట్టి; లేక

(ఎన్) ఈ చట్టములో నిర్దిష్టపరచబడనప్పటికిన్నీ, క్రమపద్ధతి, మరియు క్రమశిక్షణకు భంగకరమైనట్టి ఏదేని చర్య లేక కార్యలోపము వలన దోషియైనట్టి; లేక

(ఓ) అభివ్యక్తముగా ఏ శిక్షగాని నిబంధించబడనట్టి ఈ చట్టము యొక్క ఏదేని నిబంధనను ఉల్లంఘించునట్టి; లేక

క్రియాశీల కర్తవ్యమునందుండి,-

(పి) 9వ పరిచ్ఛేదము యొక్క ఖండములు (ఇ) నుండి (ఎల్) (రెండింటితోసహా)లలో నిర్దిష్టపరచిన ఏవేని అపరాధములను చేయునట్టి;

వారెవరైనను, ఒక సంవత్సరము దాకా ఉండగల కాలావధికి కారాగారవాసముతోను లేక మూడు మాసముల వేతనము దాక ఉండగల జుర్మానాతోను లేక రెండింటితోను శిక్షింపబడుదురు.

స్వల్పమైన శిక్షలు.

11. (1) కమాండెంటు లేక విహితపరచబడు ఎవరేని ఇతర ప్రాధికారి లేక అధికారి, ఈ చట్టము క్రింద చేసిన ఏవేని నియమములకు లోబడి, బలము యొక్క ఎవరేని సభ్యుడిని, అవిధేయత, కర్తవ్య నిర్లక్ష్యము లేక కర్తవ్య నిర్వహణలో ఏదేని అశ్రద్ధ లేక బలము యొక్క సభ్యుని హోదాలో అతని దుర్వర్తనకు దోషిగా భావించినచో అతడిని సస్పెండు చేయుట లేక తొలగించుటకు బదులుగా లేక దానికి అదనముగా ఈ క్రింది శిక్షలలో ఏదేని ఒకటి గాని లేక అంతకెక్కువ శిక్షలను గాని విధించవచ్చును, అవేవనగా:-

(ఎ) ర్యాంకును తగ్గించుట;

(బి) ఒక మాసము వేతనము మరియు బత్తెములకు మించకుండా ఏదేని మొత్తము జుర్మానా;

(సి) క్వార్టర్లలో, లైన్లలో లేక క్యాంపులో ఒక మాసమునకు మించని కాలావధికి పరిరోధమునందుంచుట;

(డి) శిక్షాపూర్వక డ్రిల్లు లేక అదనపు గార్డు, అలసట కలిగించు పని లేక ఇతర కర్తవ్యముతో గాని లేకుండా గాని క్వార్టరు గార్డునందు ఇరువది ఎనిమిది దినములకు మించకుండా పరిరోధము నందుంచుట;

(ఇ) బలములో ఏదేని విశిష్ట పదవి నుండి లేక ప్రత్యేక ఉపలబ్ధి నుండి తొలగింపు.

(2) ఉపపరిచ్ఛేదము (1) యొక్క ఖండము (సి) లేక ఖండము (డి)లో నిర్దిష్టపరచిన ఏదేని శిక్షను బలము యొక్క ఏదేని దళము ప్రధాన కార్యాలయము నుండి దూరముగా ఉన్నప్పుడు దాని అధీనము కలిగియున్న ఎవరేని గెజిటెడు అధికారి విధించవచ్చును. అయితే, అతడు ఈ విషయములో ప్రత్యేకముగా కమాండెంటు యొక్క ప్రాధికారము పొందియుండవలెను.

(3) ప్రత్యేక దళము లేక అవుట్‌పోస్టు అధీనము కలిగియున్న లేక బలము యొక్క ప్రధాన కార్యాలయము వద్ద తాత్కాలిక అధీనము కలిగియున్న సహాయ కమాండెంటు, కంపెనీ ఆఫీసరు లేక సుబేదారు లేక ఇన్‌స్పెక్టరు హోదాకు తక్కువ కాని అధీనస్థ అధికారి, తత్సమయమునందు అతని ప్రాధికారమునకు లోబడియున్న బలము యొక్క ఎవరేని సభ్యుడు, ఈ చట్టములో ఇతర విధముగా నిబంధించని లేక క్రిమినలు న్యాయస్థానమునందు అభియోగము జరుపవలసినంత తీవ్ర ప్రభావము కానట్టి, క్రమశిక్షణకు విరుద్ధమైన స్వల్ప అపరాధము చేసినచో లాంఛన యుక్తముగ విచారణ జరుపకుండానే ఈ క్రింది శిక్షలలో ఒకటి లేక అంతకెక్కువ శిక్షలను విధించవచ్చును, అవేవనగా:-

(ఎ) క్వార్టరు గార్డునందు లేక తగినట్టిదని అభిప్రాయపడిన ఇతర స్థలమునందు ఏడు దినములకు మించకుండా పరిరోధమునందుంచుట, మరియు అది కొనసాగుచున్నప్పుడు వేతన బత్తెములన్నియు సమపహృతమగును;

(బి) క్వార్టర్సులో, లైన్సులో లేక క్యాంపులో పరిరోధముతో గాని లేకుండా గాని ముప్పది దినములకు మించకుండా శిక్షాపూర్వక డ్రిల్లు, లేక అదనపు గార్డు, అలసట కలిగించు పని లేక ఇతర కర్తవ్యము;

(సి) అభిశంసన లేక తీవ్ర అభిశంసన; అయితే ఈ శిక్ష అధీనస్థ అధికారికి కమాండెంటు మాత్రమే విధించవచ్చును.

(4) ఒక దళము లేక అవుట్‌పోస్టును తాత్కాలికముగా అధీనమునందు కలిగియున్న జమేదారు లేక సబ్-ఇన్‌స్పెక్టరు అదే రీతిలో మరియు ఏదేని అదే రకపు అపరాధము చేసినందుకు తత్సమయమునందు అతని ప్రాధికారమునకు లోబడియున్న బలము యొక్క ఎవరేని సభ్యునకు పదిహేను దినములకు మించకుండా ఉపపరిచ్ఛేదము (3) యొక్క ఖండము (బి)లో నిర్దిష్టపరచిన ఏదేని శిక్షను విధించవచ్చును.

12. (1) ఈ చట్టము క్రింద కారాగారవాసముతో శిక్షింపబడిన ప్రతి వ్యక్తిని బలము నుండి బర్తరఫు చేయవచ్చును మరియు అతడు పొందిన ఏవేని పతకములు మరియు గౌరవ చిహ్నములతోసహా అతనికి రావలసియున్న వేతనము, బత్తెములు మరియు ఏవేని ఇతర మొత్తములు సమపహరణకు పాత్రమగును.

కారాగారవాసము నందుంచుట, కారాగారవాసము మూలముగా బర్తరఫుకు పాత్రుడగుట.

(2) అట్లు బర్తరఫు అయినచో, అట్టి ప్రతి వ్యక్తిని, విహితపరచిన కారాగారములో కారాగారవాసమునందువలెను. కాని అతడు బలము నుండి అట్లు బర్తరఫుకానిచో, అతనిని క్వార్టరు గార్డునందు లేక న్యాయస్థానము లేక కమాండెంటు తగినదని అభిప్రాయపడునట్టి ఇతర స్థలములో పరిరోధించవలెనని న్యాయస్థానము లేక కమాండెంటు ఆదేశించినచో అట్లు పరిరోధించవచ్చును.

వేతనము మరియు బత్తెములలో తగ్గింపులు.

13. బలము యొక్క సభ్యుని వేతనము మరియు బత్తెముల నుండి అతని కంపెనీ ఆఫీసరు ఈ క్రింది శిక్షాపూర్వకమైన తగ్గింపులను చేయవచ్చును, అవేవనగా:-

(ఎ) బలమును విడిచిపోవుట గాని సెలవు పెట్టకుండా గైరుహాజరుకు గాని మరియు క్రిమినలు న్యాయస్థానము ద్వారా విధింపబడిన కారాగారవాసము లేక 11వ పరిచ్ఛేదము క్రింద విధించబడిన పరిరోధమునకు ప్రతి దినమునకు వేతనము మరియు బత్తెములన్నింటిని;

(బి) అపరాధము ఆరోపింపబడి అభిరక్షయందుండి తదుపరి దోషస్థాపితుడైనప్పుడు, అభిరక్షయందున్న ప్రతి దినమునకు వేతనము మరియు బత్తెములన్నింటిని;

(సి) ఈ చట్టము క్రింద అతడు చేసిన అపరాధము వలన అనారోగ్యమునకు గురైనట్లు ఆసుపత్రిలో అతనికి చికిత్స చేయుచున్న వైద్యాధికారి ధ్రువీకరించినప్పుడు అతడు ఆసుపత్రిలో ఉన్న ప్రతి దినమునకు వేతనము మరియు బత్తెములన్నింటినీ;

(డి) 11వ పరిచ్ఛేదము క్రింద సమపహరణము చేయుటకు ఉత్తరువు చేయబడిన వేతనము మరియు బత్తెములన్నింటినీ;

(ఇ) బలము యొక్క సభ్యుని వలన జరిగిన ఏవేని వ్యయములను లేక బలమునకు చెందినట్టి ఏవేని ఆయుధములు, మందుగుండు సామగ్రి, సాధన సామగ్రి, బట్టలు, పరికరములు లేక అలంకరణకు లేక ఏవేని భవనములకు లేక ఆస్తికి అతని వలన కలిగిన ఏదేని నష్టము, లేక చెరుపు లేక నాశమును భర్తీ చేయుటకై కమాండెంటు ద్వారా లేక సహాయ కమాండెంటు ద్వారా ఉత్తరువు చేయబడినట్టి మొత్తము.

సామూహిక జరిమానాలు

14. బలమునకు చెందిన కంపెనీ లేక అటువంటి ఇతర యూనిటు యొక్క సాధన సామగ్రిలో భాగమైన ఏదేని ఆయుధము, ఆయుధము లేక మందుగుండు సామగ్రి యొక్క భాగము పోయినప్పుడు లేక దొంగిలించబడినప్పుడెప్పుడైనను, కమాండెంటు, తాను సబబని తలచునట్టి పరిశీలన జరిపిన మీదట మరియు విహితపరచునట్టి నియమములకు లోబడి, అట్టి యూనిటు యొక్క అధీనస్థ అధికారులు మరియు వ్యక్తులపైన లేక వారిలో పెక్కు మందిపైన, అతని తీర్పులో అట్లు పోవుటకు లేక దొంగతనమునకు బాధ్యులైన వారిపై సామూహిక జుర్మానాను విధించవచ్చును.

## అరెస్టు

15. (1) 9వ పరిచ్ఛేదము లేక 10వ పరిచ్ఛేదములో నిర్దిష్టపరచిన ఏదేని అరెస్టు అపరాధమును చేసిన బలము యొక్క ఎవరేని సభ్యుడ్కైనను బలము యొక్క ఏ అధికారియ్కైనను (బలమునందు లేక ఆవరణలో) మూసియుంచు లేక వివృత అరెస్టు నందు ఉంచవచ్చును.

(2) ఉపపరిచ్ఛేదము (1) క్రింద ఎవరేని అధీనస్థ అధికారి అరెస్టు ఉత్తరువులు ఇచ్చినప్పుడు, అతడు వెంటనే లేక శీఘ్రమైనంత త్వరలో అతని కంపెనీ లేక (డిటాచ్‌మెంట్) దళము యొక్క కమాండరుకు రిపోర్టు చేయవలెను. అట్టి కమాండరు కేసును దర్యాప్తుచేసి అరెస్టు కాబడిన ఆ బలము యొక్క సభ్యుడి విడుదలకు లేక అరెస్టు కొనసాగింపుకు ఉత్తరువు చేయవలెను.

## వివిధ విషయములు

16.(1) కేంద్ర ప్రభుత్వము, సాధారణ లేక ప్రత్యేక ఉత్తరువు ద్వారా తత్సమయమున అమలునందున్న ఏదేని శాసనము ద్వారా ఏదేని తరగతి లేక గ్రేడుకు చెందిన పోలీసు అధికారికి ఒసగిన లేక విధించిన ఏవేని అధికారములను లేక కర్తవ్యములను బలము యొక్క ఏ సభ్యునిక్కైనను ఒసగవచ్చును లేక విధించ వచ్చును. బలము యొక్క సభ్యులకు ఒసగ దగిన మరియు విధించదగిన అధికారములు మరియు కర్తవ్యములు.

(2) క్రిమినలు ప్రక్రియా స్మృతి, 1898లో ఏమి ఉన్నప్పటికినీ, కేంద్ర ప్రభుత్వము,- బలము యొక్క సభ్యుడు చేసిన మరియు ఈ చట్టము క్రింద శిక్షింపదగిన ఏదేని అపరాధమును గూర్చి లేక బలము యొక్క సభ్యుడు ఇతర సభ్యునిపై లేక అతని ఆస్తిపై జరిపిన ఏదేని అపరాధమును గూర్చి పరిశీలించు నిమిత్తము లేక విచారణ జరుపు నిమిత్తము ఏదేని ఒక తరగతి మేజిస్ట్రేటు యొక్క అధికారములను కమాండెంటు లేక సహాయ కమాండెంటుయందు నిహితము చేయ వచ్చును: 1898 లోని 5వ.

అయితే,

(i) అపరాధి సెలవులో గాని, విధి నిర్వహణ నుండి గైరుహాజరులో గాని ఉన్నప్పుడు; లేక

(ii) అపరాధము, బలము యొక్క సభ్యుడుగా అపరాధి యొక్క కర్తవ్యములకు సంబంధించినది కానప్పుడు; లేక

(iii) బలము యొక్క సభ్యుడుగా అపరాధి యొక్క కర్తవ్యములకు సంబంధించినద్కైనను, అది స్వల్ప అపరాధమ్కైనప్పుడు;

అట్టి అపరాధమును గూర్చి, ఎవరి అధికారితాపరిధిలో ఆ అపరాధము జరిగినదో ఆ విహిత ప్రాధికారి, ఈ విషయములో అధికారిత కలిగిన సాధారణ క్రిమినలు న్యాయస్థానముచే పరిశీలన లేక విచారణ జరిపించవలెనని ఆదేశించినచో అట్లు చేయవచ్చును.

బలము యొక్క సభ్యుల కార్యము లకు రక్షణ.

17. (1) సమర్థ ప్రాధికారి యొక్క వారంటు లేక ఉత్తరువు ననుసరించి బలము యొక్క ఎవరేని సభ్యుడు చేసిన కార్యమునకు అతనిపై ఏదేని దావా లేక ప్రొసీడింగులో అట్టి వారంటు లేక ఉత్తరువు యొక్క ప్రాధికారము క్రింద అతడు అట్టి కార్యము చేసినట్లు వాదించుట శాసనసమ్మతమైయుండును.

(2) అట్టి కార్యము ఆదేశించు వారంటు లేక ఉత్తరువును దాఖలు చేయుట ద్వారా ఏదేని అట్టి వాదనను/కారణమును రుజువు చేయవచ్చును మరియు అట్లు రుజువు చేయబడినచో, అట్టి వారంటు లేక ఉత్తరువును జారీచేసిన ప్రాధికారి యొక్క అధికారితలో ఏదేని లోపమున్నప్పటికినీ, బలము యొక్క సభ్యుడు అట్లు తీసుకొన్న కార్యమునకు సంబంధించిన బాధ్యత నుండి విముక్తుడగును.

(3) తత్సమయమున అమలునందున్న ఏదేని ఇతర శాసనములో ఏమి ఉన్నప్పటికినీ, ఈ చట్టము లేక ఈ చట్టము క్రింది నియమముల యొక్క ఏదేని నిబంధన ద్వారా లేక వాటి ననుసరించి ఒసగబడిన అధికారముల క్రింద చేసిన లేక చేయుటకు ఉద్దేశించిన దేనికొరకైనను బలము యొక్క ఎవరేని సభ్యునిపై శాసన బద్ధముగా తీసుకొనిరాబడు ఏదేని (సివిలు గాని క్రిమినలు గాని) శాసనిక ప్రొసీడింగును, ఫిర్యాదు చేయబడిన చర్య జరిగిన మూడు మాసముల లోపల ప్రారంభించవలెను, మరియు ఇతర విధముగా ప్రారంభించరాదు మరియు అట్టి ప్రొసీడింగు ప్రారంభమగుటకు కనీసము ఒక మాసమునకు ముందు ప్రతివాదికి లేక అతని ఉన్నత అధికారికి అట్టి ప్రొసీడింగు మరియు దానికి గల కారణము గురించిన వ్రాతమూలకమైన నోటీసును ఈయవలెను.

నియమములను చేయుటకు అధికారము.

18. (1) ఈ చట్టము యొక్క ప్రయోజనములను నెరవేర్చుట కొరకు కేంద్ర ప్రభుత్వము, రాజపత్రములో అధిసూచన ద్వారా నియమములను చేయ వచ్చును.

(2) ప్రత్యేకముగాను మరియు పైన చెప్పిన అధికారముల యొక్క వ్యాపకతకు భంగము కలుగకుండను, అట్టి నియమముల ద్వారా, ఈ క్రింది విషయములన్నింటి కొరకు లేక అందులో దేనికొరకైనను నిబంధనలు చేయ వచ్చును; అవేవనగా:-

(ఎ) బలము యొక్క సభ్యుల తరగతులు మరియు గ్రేడులు, మరియు వేతనము, పింఛను మరియు ఇతర ప్రతిమూల్యము మరియు బలములో వారి సేవా షరతులను క్రమబద్ధీకరించుట;

(బి) ఈ చట్టము ద్వారా లేక ఈ చట్టము క్రింద ఏవేని కృత్యములను వినియోగించుటకు ప్రాధికారమీయబడిన అధికారుల యొక్క అధికారములు మరియు కర్తవ్యములను క్రమబద్ధీకరించుట;

(సి) బలము యొక్క సభ్యుల సేవా కాలావధిని నియతము చేయుట;

(డి) 11వ పరిచ్ఛేదము క్రింద స్వల్పమైన శిక్ష విధించుటను క్రమబద్ధీకరించుట; మరియు ఆ పరిచ్ఛేదము క్రింద ఉత్తరువుల నుండి అపీళ్ల కొరకు లేక పునరీక్షణ కొరకు నిబంధించుట, లేక ఆ పరిచ్ఛేదము క్రింద విధించిన జుర్మానాలను తగ్గించుట మరియు 13వ పరిచ్ఛేదము క్రింద చేసిన తగ్గింపులను మాఫీచేయుట;

(ఇ) ఆయుధములు లేక మందుగుండు సామగ్రి పోయిన లేక దొంగిలింపబడిన సందర్భములో బలము సభ్యుల యొక్క వేర్వేరు లేక ఉమ్మడి బాధ్యతను క్రమబద్ధీకరించుట;

(ఎఫ్) ఈ చట్టము క్రింద ఉత్పన్నమగు క్రిమినలు కేసులను పరిష్కరించుట మరియు ఏదేని అట్టి కేసులో దోషస్థాపితుడైన వ్యక్తిని నిర్బంధించవలసిన కారాగారమును నిర్దిష్టపరచుట.

(3) ఈ చట్టము క్రింద చేసిన ప్రతి నియమమును, దానిని చేసిన పిమ్మట శీఘ్రమైనంత త్వరితముగ, పార్లమెంటు అధివేశనములోనున్న సమయమున, మొత్తము ముప్పది దినముల కాలావధిపాటు దాని ప్రతియొక సదనము సమక్షమున ఉంచవలెను. ఆ కాలావధి, ఒకే అధివేశనములో గాని, రెండు లేక అంతకు మించిన వెనువెంటనే వచ్చు అధివేశనములలో గాని చేరియుండవచ్చును. మరియు పైన చెప్పిన అధివేశనమునకు లేక వరుసగా వచ్చు అధివేశనములకు వెనువెంటనే వచ్చు అధివేశనము ముగియుటకు పూర్వము ఆ నియమములో ఏదేని మార్పు చేయుటకు ఉభయ సదనములు అంగీకరించినచో లేక ఆ నియమమును అట్లు చేయరాదని ఉభయ సదనములు అంగీకరించినచో, అటు పిమ్మట ఆ నియమము అట్లు మార్పు చేసిన రూపములో మాత్రమే ప్రభావము కలిగియుండును, లేక సందర్భానుసారముగా ప్రభావరహితమైయుండును. అయినప్పటికిన్నీ, ఆ నియమము నందలి ఏదేని అట్టి మార్పుగాని, ఆ నియమపు రద్దుగాని అంతకుపూర్వము ఆ నియమము క్రింద చేసిన దేని శాసనమాన్యతకైనను భంగము కలిగించదు.

19. 1947 ఆగస్టు, 15వ తేదీన లేక అటు పిమ్మట, కాని ఈ చట్టము ప్రారంభమగుటకు ముందు బలము యొక్క సభ్యుని ద్వారా లేక సభ్యునికి సంబంధించి, చేసిన ఏదేని ఉత్తరువు, జరిగిన విషయము లేక తీసుకొన్న చర్య, అట్టి ఉత్తరువు చేసిన, విషయము జరిగిన లేక చర్యతీసుకొనిన తేదీన ఈ చట్టము అమలునందున్నట్లుగాని అన్ని ప్రయోజనముల నిమిత్తము ఈ చట్టము క్రింద చేసినట్లు, జరిగినట్లు లేక తీసుకొన్నట్లు భావించవలెను.

ఈ చట్టము ప్రారంభమగుటకు ముందు చేసిన చట్టముల శాసనమాన్యత.

## <u>అనుసూచి</u>

### <u>భర్తీచేయు జాబితా</u>

(5వ పరిచ్ఛేదము చూడుడు)

కేంద్ర ప్రభుత్వము విహితపరచినట్టి కాలావధి కొరకు బలములో నీవు సేవచేసిన మీదట, నీవు ఎప్పుడైనను క్రియాశీలక కర్తవ్యములో ఉన్నప్పుడు కాకుండా, నీవు ఏ అధికారికి అధీనస్థుడవైయున్నావో, అతని ద్వారా విడుదల కొరకు కమాండెంటు దరఖాస్తు చేయవచ్చును మరియు నీవు దరఖాస్తు చేసిన తేదీ నుండి రెండు మాసముల తర్వాత విడుదల మంజూరగును. అయితే నీ విడుదల వలన బలములోని ఖాళీలు మంజూరైన సంఖ్యలో పదవ వంతుకు మించరాదు, అట్టి సందర్భములో ఈ ఆక్షేపణను వదలుకొను వరకు లేక తొలగించువరకు నీవు తప్పనిసరిగా వేచి యుండవలెను కాని క్రియాశీల కర్తవ్యములో నున్నప్పుడు, విడుదల కొరకు నీకు హక్కు ఉండును. మరియు బలములో నిన్ను నిలిపియుంచవలసిన అవసరము ముగియునంతవరకు తప్పనిసరిగా నీవు నీ విధిని నిర్వహింపవలసియుండును. అప్పుడు పైన తెలిపిన రీతిలో నీవు దరఖాస్తును చేయవచ్చును:

అయితే, బలము నుండి నీవు వైదొలగదలచినచో, నీ సర్వీసులో మొదటి మూడు మాసములు ముగియులోపల ఎప్పుడైనను నీ రాజీనామాను సమర్పించ వచ్చును. కాని తరువాత పైన తెలిపిన విధముగా విహితపరచిన కాలావధి ముగియు వరకు వీలులేదు; కమాండెంటు నీ రాజీనామాను వెంటనే గాని లేక అది అందిన తేదీ నుండి మూడు మాసములు ముగిసిన మీదట గాని అంగీకరించవచ్చును.

అంతేగాక, కమాండెంటు, అతడు సబబని తలచినచో నీవు రాజీనామా చేయు ఉద్దేశమును తెలుపుచూ ఇచ్చిన మూడు మాసముల నోటీసు తరువాత ఎప్పుడైననూ రాజీనామా చేయుటకు నిన్ను అనుమతించవచ్చును.

పైన తెలిపిన దానిని తనకు
చదివి వినిపించినట్లుగా బలము
యొక్క సభ్యుని సంతకము.

నియామకపు అధికారి సమక్షములో
సభ్యుని ఎడమ బొటన వ్రేలు ముద్రను
తీసుకొనుటకు స్థలము.

అభ్యర్థి సంతకము చేసిన ఉద్దేశమును
తెలుసుకొన్నాడని నేను కనుగొనిన
మీదట నా సమక్షమున సంతకము
చేసినాడు.

స్థలము ..............
తేదీ ..............

కమాండెంటు
లేక ఇతర ప్రాధికృత నియామకపు
అధికారి.